జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | శనివారం 6 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 125 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# గడ్డు కాలమే...

- నీటి సామర్థ్యం 15.88 టీఎంసీలకు చేరిక
- సాగు, తాగునీటికి పొంచి ఉన్న ముప్పు
- కనీసం సోయిలో లేని కాంగ్రెస్ ప్రభుత్వం
- వర్షాభావ పరిస్థితులు ఎదురైతే గడ్డు కాలమే..
- పునరుజ్జీవ పథకంపై నిర్లక్ష్యం చూపుతోన్న వైనం
- కేసీఆర్‌పై కోపంతో రైతుల పొట్ట గొడుతున్న రేవంత్‌రెడ్డి





నిజామాబాద్,

తెలంగాణ రైతులకు ప్రధాన జీవనాధారమైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజీకి చేరుకోవడం రైతుల్లో తీవ్ర ఆందోళన రేపుతోంది. వేసవి కాలం ముగియక ముందే నీటిమట్టం తీవ్రంగా తగ్గడం, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి ఎత్తిపోతలు లేకపోవడం రైతులను మరింత ఇబ్బందిలోకి పడేస్తోంది. ప్రస్తుతం ఎస్సారెస్పీలో సుమారు 18టీఎంసీలు నీరు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. గత సంవత్సరం ఇదే సమయంలో 11 టీఎంసీలు మాత్రమే ఉండగా, ఈ ఏడాది కొంత ఎక్కువగా ఉన్నప్పటికీ నీటి ఎత్తిపోతలు సకాలంలో జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డెడ్ స్టోరేజీ స్థాయికి చేరుకోవడంతో ప్రాజెక్టు నుంచి కనీసం నీటి విడుదల కూడా సాధ్యమయ్యే పరిస్థితి లేకుండా పోనుంది.తెలంగాణ ప్రభుత్వ అప్పులు వానాకాలం సీజన్ దగ్గరపడుతున్న సమయంలో పంటల సాగుకు రైతులు సన్నాహాలు చేసుకుంటున్నారు. నీటి లభ్యతపై స్పష్టమైన భరోసా లేకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా ఎస్సారెస్పీకి నీళ్లు ఎత్తి పోయాల్సిన అధికారులు ఇంకా చర్యలు చేపట్టకపోవడం రైతు సంఘాలు మండిపడుతున్నాయి. కేసీఆర్ పాలనలో ఇలాంటి సమస్యలు ఎదుర్కోలేదు. ఆ సమయంలో ప్రభుత్వం ధైర్యంగా నిర్ణయాలు తీసుకుని సకాలంలో నీటి విడుదల, ఎత్తిపోతలు నిర్వహించేది. ప్రభుత్వ పాలకులు మాత్రం చేష్టలుడిగి చూస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి 2017 ఆగస్టు 10వ తేదీన కేసీఆర్ భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వరద కాలువపై మొత్తం మూడు పంప్ హౌస్‌లు నిర్మించారు. మొదటిది జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాంపూర్, రెండోది ఇబ్రహీంపట్నం మండలం రాజరాజేశ్వర్ రావు పేట వద్ద, మూడోది ఎస్సారెస్పీ సమీపంలో 0.100 కిలో మీటర్ వద్ద నిర్మించారు. ఒక్కో పంప్ హౌస్‌లో ఎనిమిది మోటర్లు ఏర్పాటు చేశారు. ఒక్కో పంప్ ద్వారా 1,450 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం కలిగి ఉంది. మొత్తం 8 మోటార్ల ద్వారా 11,600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసే సామర్థ్యముంది. మేడిగడ్డ నుంచి ఎస్సారెస్పీ వరకు 300 కిలో మీటర్ల మేర కాళేశ్వరం జలాలు ప్రయాణం చేస్తాయి. వరద కాలువలో మూడు పంప్ హౌస్‌లలో - మిగతా2లో



# రైతులకు నష్టం జరగకుండా తడిసిన వరిని వెంటనే తరలించాలి

అకాల వర్షాల కారణంగా ఈ నెల 5వ తేదీ వరకు పూర్తికావలసిన కొనుగోలు ప్రక్రియ 10వ తేదీలోగా కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కామారెడ్డి డివిజన్‌లో గురువారం కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 800 మెట్రిక్ టన్నుల వరి తడిసిపోవడంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి రామేశ్వర్‌పల్లి ప్యాడీ పర్చేజ్ సెంటర్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తడిసిన వరిని వెంటనే తరలించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా తగిన సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేసి తడిసిన వరిని అత్యవసరంగా రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డి సి ఓ రామ్మోహన్ రావు, సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం సిద్ధిరామేశ్వర రైస్ మిల్లులో ఆరు పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. తడిసిన వరిని వెంటనే అన్‌లోడ్ చేసి స్వీకరించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి సహకారం అందించాలని సూచించారు.

# నీటి గుంతలోపడి ముగ్గురు చిన్నారుల మృతి



అసలే ఎండా కాలం ఉక్కపోత ,ఎండవేడిమిని తట్టుకోలేని ఆ పసి హృదయాలు కాసేపు సరదాగా నీటిలో స్నానం ఆడుదామని కుంటలోకి దిగారు.కానీ వారికి తెలియదు. అదేవారికి చివరి స్నానామవుతుందని.కాలం కబళించింది, మృత్యువు, కుంటరూపంలో కాటేసింది .చివరికి వారి తల్లిదండ్రులకు కన్నీళ్లు మిగిల్చిన సంఘటన భీమ్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింబాద్రిగుట్ట వద్ద గల ఒడ్డెర కాలనిలో చోటు చేసుకుంది. భీమ్ గల్ ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం లింబాద్రి గుట్ట ఒడ్డెర కాలనీకి చెందిన ద్యరంగుల అరవింద్(4) కంది వర్శిని(5) కంది హరీష్(10) అనే ముగ్గురు చిన్నారులు శుక్రవారం ఉదయం సరదాగా ఆడుకుంటూ వెళ్లి కాలనీకి దగ్గరలో ఉన్న బ్రాహ్మణ కుంటలో స్నానాకి దిగి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు.ఉదయం ఇంటినుండి వెళ్ళిన పిల్లలు ఇంటికి రాకపోవడంతో పిల్లల తల్లి తండ్రులు దగ్గరలో ఉన్న గుట్ట మొత్తం గాలించినా పిల్లల ఆచూకి తెలువకపోవడంతో మృతుడు అరవింద్ తండ్రి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై తన సిబ్బందితో పాటు అగ్నిమాపక సిబ్బంది,గజ ఈతగాళ్ళ సహాయం తో కాలనిలో దగ్గరలో ఉన్న బ్రాహ్మణ కుంటలో వెతుకగా ముగ్గురు చిన్నారులు మృతదేహాలు లభించాయి.

**నీటి నిల్వ చెరువును (ఇంకుడుగుంత)ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి




- ట్యాబ్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి
- మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే అన్‌లోడింగ్ చేయాలి
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు:

# రైతులకు నష్టం జరగకుండా తడిసిన వరిని వెంటనే తరలించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 05. (ప్రజాజ్యోతి)** అకాల వర్షాల కారణంగా ఈ నెల 5వ తేదీ వరకు పూర్తికావలసిన కొనుగోలు ప్రక్రియ 10వ తేదీలోగా కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కామారెడ్డి డివిజన్‌లో గురువారం కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 800 మెట్రిక్ టన్నుల వరి తడిసిపోవడంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి రామేశ్వర్‌పల్లి ప్యాడీ పర్చేజ్ సెంటర్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తడిసిన వరిని వెంటనే తరలించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా తగిన సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేసి తడిసిన వరిని అత్యవసరంగా రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డి సి ఓ రామ్మోహన్ రావు, సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం సిద్ధిరామేశ్వర రైస్ మిల్లులో ఆరు పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. తడిసిన వరిని వెంటనే అన్‌లోడ్ చేసి స్వీకరించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి సహకారం అందించాలని సూచించారు.

తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన 14 మంది రైస్ మిల్లర్ల పై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియకు సహకరించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని, ప్రస్తుత తేదీ నాటికి జిల్లాలో మొత్తం 4,19,000 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి సకాలంలో తరలించేందుకు అన్ని చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పాత్రికేయ మిత్రులను ఘనంగా సన్మానించిన బీర్కూర్ లయన్స్ క్లబ్



**బాన్సువాడ ఆర్ సి, జూన్ 5 (ప్రజా జ్యోతి)** సమాజ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్న పాత్రికేయ మిత్రులను బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బీర్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పాత్రికేయులకు శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సితలే రమేష్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు చేరవేస్తూ సామాజిక చైతన్యం కల్పిస్తున్న పాత్రికేయుల సేవలు అభినందనీయమని అన్నారు. సమాజాభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.పాత్రికేయుల సహకారం వల్లే క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మరింత మందికి చేరుతున్నాయని, వారికి కృతజ్ఞతగా ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాహిత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మేకల విఠల్, ఎం.ఏ. రషీద్, కిషోర్ ప్రభుదాస్, వీరయ్య సేట్ తదితరులు పాల్గొన్నారు. పాత్రికేయ మిత్రులు కూడా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# నీటి నిల్వ చెరువును (ఇంకుడుగుంత)ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## ఆశిష్ సాంగ్వాన్.





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 05. (ప్రజాజ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో డి ఎం ఫ్ సి(టీ) నిధుల ద్వారా నిర్మించిన నీటి నిల్వ చెరువును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు , పర్యావరణ పరిరక్షణకు నీటి నిల్వ చెరువులు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో వర్షపు నీటిని సద్వినియోగం చేసేందుకు ఇటువంటి చర్యలు చేపట్టడం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

డిఎంఫ్సి(టీ) నిధుల నుంచి రూ.6.55 లక్షల వ్యయంతో ఈ నీటి నిల్వ చెరువును నిర్మించినట్లు తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల మట్టాన్ని పెంచడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు ఇది ఉపయోగపడుతుందని కలెక్టర్ వివరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా కలెక్టర్ నీటి నిల్వ చెరువు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చెరువు చుట్టూ పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. పరిసరాలను పచ్చదనంతో అభివృద్ధి చేయడం ద్వారా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. నీటి నిల్వ చెరువు పరిసర ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దితే భవిష్యత్తులో బతుకమ్మ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, వేడుకలను కూడా ఇక్కడ నిర్వహించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో ఇంచార్జి అదనపు కలెక్టర్ ఎన్ వి గిరి, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాద్యత

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపు



**నిజామాబాదు రూరల్ ( ప్రజా జ్యోతి )**జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ చురుకుగా పాల్గొనాలని శుక్రవారం ఓ పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతిని పరిరక్షించడం ప్రతి పౌరుడి సమిష్టి బాధ్యత అని నొక్కి చెప్పారు. చెట్లు జీవానికి పునాది అని, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తును అందించడానికి పచ్చదనాన్ని పెంచడం అత్యవసరం అని ఆయన అన్నారు. ప్రజలు, యువత, విద్యార్థులు, రైతులు, సామాజిక సంస్థలు మొక్కలు నాటే కార్యక్రమాలలో పాల్గొనాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వాడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి కోరారు.

పర్యావరణ పరిరక్షణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి మాత పట్ల తమ నిబద్ధతకు చిహ్నంగా ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కనైనా నాటి పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ప్రకృతిని రక్షించండి... మన భవిష్యత్తును రక్షించుకోండి" అనేది సమాజానికి మార్గదర్శక సూత్రంగా మారాలని, నేటి సామూహిక ప్రయత్నాలు పచ్చని, ఆరోగ్యకరమైన రేపటిని నిర్ధారిస్తాయని ఆయన నొక్కి వక్కాణించారు.

# స్వచ్ఛ గ్రామం సురక్షిత జల వాయువుపై ప్రత్యేక గ్రామ సభ



**నాగిరెడ్డిపేట్,జూన్5(ప్రజాజ్యోతి);**అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీలో గ్రామా సర్పంచ్ భూమా యాదాగౌడ్ అద్యక్షతన స్వచ్ఛ గ్రామం సురక్షిత జల వాయువుపై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రత, ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ,. ప్లాస్టిక్ వినియోగం, నీటి వనరుల శుభ్రత, ఇతర ముఖ్యమైన అంశాల గురించిగ్రామా ప్రజలకు అవగాహనా కల్పించారు.గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం మరియు సమస్యల పరిష్కారమే ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశ్యం అని సర్పంచ్ అన్నారు.అనంతరం పర్యావరణ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాద గౌడ్ ఉప సర్పంచ్ అభిషేక్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దివిటీ కిష్టయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,పంచాయితీ కార్యదర్శి కార్తీక్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామం సురక్షిత జల వాయువుపై ప్రత్యేక గ్రామ సభ



నాగిరెడ్డిపేట్,జూన్5(ప్రజాజ్యోతి); అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీలో గ్రామా సర్పంచ్ భూమా యాదాగౌడ్ అద్యక్షతన స్వచ్ఛ గ్రామం సురక్షిత జల వాయువుపై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రత, ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ,. ప్లాస్టిక్ వినియోగం, నీటి వనరుల శుభ్రత, ఇతర ముఖ్యమైన అంశాల గురించిగ్రామా ప్రజలకు అవగాహనా కల్పించారు.గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం మరియు సమస్యల పరిష్కారమే ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశ్యం అని సర్పంచ్ అన్నారు.అనంతరం పర్యావరణ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాద గౌడ్ ఉప సర్పంచ్ అభిషేక్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దివిటీ కిష్టయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,పంచాయితీ కార్యదర్శి కార్తీక్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో పారిశుద్ధ్య కార్మికులతో డ్రైనేజీల్లో చెత్త తొలగింపు



**బీర్కూర్, ప్రజా జ్యోతి, జూన్ 5:** బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా మురికి కాలువలు చెత్తతో నిండిపోవడంతో వర్షపు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడింది. దీంతో పలు కాలనీల్లో నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ ధర్మతేజ వెంటనే స్పందించి, ఇతర గ్రామాల నుంచి పారిశుద్ధ్య కార్మికులను రప్పించి డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేశారు. కాలువల్లో నిలిచిన చెత్తను తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. సర్పంచ్ ధర్మతేజ తీసుకున్న చొరవతో గ్రామంలోని పలు ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్య తగ్గి ప్రజలకు ఉపశమనం లభించింది. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ వెంటనే చర్యలు చేపట్టిన సర్పంచ్‌ను కాలనీవాసులు అభినందించారు.

# బోధన్ రూరల్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్...



**ప్రజా జ్యోతి.బోధన్ జూన్05 :** బోధన్ రూరల్ ఎస్ఐ గా రాజశేఖర్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. మాక్లూర్ ఎస్ఐ గా విధులు నిర్వహించిన ఆయన బోధన్ కు బదిలీ పై వచ్చారు. బోధన్ రూరల్ ఎస్ఐ గా పనిచేసిన మచ్చేందర్ రెడ్డి నిజామాబాద్ సీసీఎస్ కు బదిలీ అయ్యారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా బోధన్‌లో న్యాయమూర్తులు మొక్కల నాటే కార్యక్రమం....





**ప్రజా జ్యోతి బోధన్.జూన్. 5 నిజామాబాద్** జిల్లా బోధన్ పట్టణంలోని కోటవరంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదవ అదనపు జిల్లా జడ్జి వరూధిని గారు, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో మనం పర్యావరణాన్ని నాశనం చేసుకుంటున్నామని, దాని ఫలితంగా స్వచ్ఛమైన గాలి, సహజ వాతావరణం తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం ద్వారానే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందుతుందని తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు "మొక్కలు నాటండి -- పర్యావరణాన్ని కాపాడండి" అనే సందేశాన్ని ప్రజలకు అందించారు.

## కొనసాగుతున్న ఇసుక సరిహద్దు వివాదం...



**ప్రజా జ్యోతి బోధన్. జూన్. 5.** నిజాంబాద్ జిల్లా బోధన్ సరిహద్దుల్లో ఘర్షణ నెలకొంది తెలంగాణ మహారాష్ట్ర జాయింట్ రెవెన్యూ సర్వేకు మహారాష్ట్ర అధికారులు గైర్హాజరయ్యారు. బోధన్ ఈ సర్వేలో పాల్గొనవలసిన మహారాష్ట్ర రెవిన్యూ సర్వే అధికారుల తెలంగాణ యంత్రాంగం ఉదయం నుంచి ఎదురుచూసింది అయితే అటువైపు నుంచి అధికారుల జడ కనిపించడం లేదు ఇలాంటి సమాచారం కూడా లేదు కొనసాగిస్తూనే ఉందని సమాచారం. సర్వే జరుగుతుందన్న విషయాన్ని సైతం ఏమాత్రం లెక్క చేయకుండా వారి భూభాగంలో ఇదొచ్చిగా ఇసుకను తవ్వుతున్నారు ఇరు రాష్ట్రాల సరిహద్దుల వద్ద అధికారులు భయమే రవాణాను ఆపకుండా బహిరంగంగానే ఇసుకను దోచేస్తున్నారు. తెలంగాణ అధికారులు ఉదయం నుంచి ఎదురుచూసిన మహారాష్ట్ర అధికారులు సాయంత్రం వరకు పత లేదు ఇది తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులో జరుగుతున్న అక్రమ ఇసుక వివాదం

## నీటి గుంతలోపడి ముగ్గురు చిన్నారుల మృతి




**భీమ్ గల్ జూన్ 5 ప్రజాజ్యోతి** అసలే ఎండా కాలం ఉక్కపోత ,ఎండవేడిమిని తట్టుకోలేని ఆ పసి హృదయాలు కాసేపు సరదాగా నీటిలో స్నానం ఆడుదామని కుంటలోకి దిగారు.కానీ వారికి తెలియదు. అదేవారికి చివరి స్నానామవుతుందని.కాలం కబళించింది, మృత్యువు, కుంటరూపంలో కాటేసింది .చివరికి వారి తల్లిదండ్రులకు కన్నీళ్లు మిగిల్చిన సంఘటన భీమ్ గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింబాద్రిగుట్ట వద్ద గల ఒడ్డెర కాలనిలో చోటు చేసుకుంది. భీమ్ గల్ ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం లింబాద్రి గుట్ట ఒడ్డెర కాలనీకి చెందిన ద్యరంగుల అరవింద్(4) కంది వర్శిని(5) కంది హరీష్(10) అనే ముగ్గురు చిన్నారులు శుక్రవారం ఉదయం సరదాగా ఆడుకుంటూ వెళ్లి కాలనీకి దగ్గరలో ఉన్న బ్రాహ్మణ కుంటలో స్నానాకి దిగి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు.ఉదయం ఇంటినుండి వెళ్ళిన పిల్లలు ఇంటికి రాకపోవడంతో పిల్లల తల్లి తండ్రులు దగ్గరలో ఉన్న గుట్ట మొత్తం గాలించినా పిల్లల ఆచూకి తెలువకపోవడంతో మృతుడు అరవింద్ తండ్రి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై తన సిబ్బందితో పాటు అగ్నిమాపక సిబ్బంది,గజ ఈతగాళ్ళ సహాయం తో కాలనిలో దగ్గరలో ఉన్న బ్రాహ్మణ కుంటలో వెతుకగా ముగ్గురు చిన్నారులు మృతదేహాలు లభించాయి.మృతదేహాలను వెలికితీయగానే విగతజీవులగా పడివున్న చిన్నారుల మృత దేహాలను చూడగానే కుటుంబ సభ్యులతో పాటు కాలనీ వాసులు రోదనలు చూసేవారికి సైతం కంటతడి పెట్టించింది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## విత్తన షాపుల ఆకస్మిక తనిఖీ




**ప్రజాజ్యోతి, ఏర్గట్ల,జూన్5:** మండలంలోని విత్తన విక్రయ కేంద్రాలను తహసీల్దార్ మల్లయ్య , వ్యవసాయ అధికారి వైష్ణవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు కేంద్రాల్లో విక్రయానికి ఉంచిన విత్తనాల నాణ్యతను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత యాజమాన్యానికి సూచించారు. అలాగే విత్తనాల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా పక్కాగా నిర్వహించాలని అధికారులిద్దరూ ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే ప్రధానంగా ఉండాలని, నకిలీ లేదా నాసిరకం విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కమ్మర్‌పల్లిలో సీసీటీవీ కెమెరాలపై అవగాహన సదస్సు

**?కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) జూన్ 5:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, "మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో శు క్రవారం సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శ్రీ ఎం.వెంకట్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ భద్రత, నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపులో



సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. 24 గంటల నిరంతర నిఘా ద్వారా సంఘవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టవచ్చని, ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు, ప్రధాన కూడళ్లలో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామ భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమానికి తాము పూర్తి సహకారం అందిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు స్పష్టం చేశారు.

## నందిపేట్ పి ఎస్ కు నూతన ఎస్‌హెచ్‌వోగా వినయ్

**(నందిపేట్ ప్రజా జ్యోతి )** నందిపేట్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్‌హెచ్‌వోగా ఎస్ఐ కె. వినయ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని కోరారు. కాగా, ఇంతకుముందు నందిపేట్ ఎస్ఐగా విధులు నిర్వహించిన శ్యామ్‌రాజ్‌ను నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి బదిలీ చేయగా, ఆయన స్థానంలో వినయ్ బాధ్యతలు చేపట్టారు.



## మురికి నీరు నిలువ ఉండనివ్వద్దు గ్రామస్తులకు సూచన




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) జూన్. 5** ఇందల్వాయి మండలంలోని తిరుమనపల్లి సబ్ సెంటర్ గంగారాం తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఫ్రైడే గ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన ఆశ వర్కర్ జ్యోతి శుక్రవారం ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి వర్షాకాల నేపథ్యంలో ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీరు ఎక్కడ నిలవకుండా చూసుకోవాలని సూచించారు దోమలు ఈగలు పెరగడం వల్ల డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులతో పాటు ఇతర అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. అలాగే ఇంట్లో ఉపయోగించే కుండీలు బకెట్లు నీటి నిల్వ ప్రాంతాలను తరచూ శుభ్రం చేయాలని వాటిని నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తాగునీటి పరిశు భ్రంగా ఉంచుకోవడం ద్వారా వాంతులు విరోచనాలు వంటి వ్యాధులను నివారించవచ్చునని ఆమె చెప్పారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆశ వర్కర్ జ్యోతి కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని పరిశుభ్రతపై అవగాహన పొందారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటిన ప్రజా ప్రతినిధులు

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల ,జూన్ 5** :పపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని నాగేంద్ర నగర్ గ్రామపంచాయతీ పరిధిలో మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంజిత్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఉప సర్పంచ్ షేక్ జాకీర్, కార్యదర్శి ప్రియాంక, కరోబార్ జనార్ధన్, వార్డు సభ్యులు ఎర్రాజీ హరీష్, సాహేరబాను, సందెలక్ష్మి, తస్లీం, సురేష్, సిఏ సుజాత, అంగన్వాడీ టీచర్ అరుణ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, చెట్లు పెంచడం, నీటి వనరులను కాపాడడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు..



## రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యత్వ నమోదు చేపట్టిన జిల్లా కలెక్టర్

ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 05. (ప్రజాజ్యోతి)** శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తన ఛాంబర్‌లో భారత రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న మానవతా సేవా కార్యక్రమాలను అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితులు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య సేవలు , ఇతర సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్న అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు , ప్రజలు జీవితకాల సభ్యత్వం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. జీవితకాల సభ్యత్వం పొందదలచిన వారు తమ సభ్యత్వ దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు 2026 జూన్ 15వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. ఎక్కువ మంది సభ్యుల భాగస్వామ్యంతో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించవచ్చని తెలిపారు.

## ఫర్టిలైజర్ దుకాణాలపై అధికారులు దాడులు నాణ్యతలేని విత్తనాల పై చర్యలు తప్పవు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 5** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ విత్తనాల దుకాణాలపై ఎమ్మార్వో బాలయ్య వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలో విక్రయిస్తున్న విత్తనాలను ఎరువుల నాణ్యత స్టాక్ రిజిస్టర్లను లైసెన్సులను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాలను విక్రయాలను ఎట్టి



పరిస్థితులను సహించబోమన్నారు రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించవలసిన బాధ్యత డీలర్లపైఉందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు లేదా నాణ్యతలేని విత్తనాలను విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైన వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఏమైనా అనుమానాస్పద విషయాలు గమనిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సంవత్సరం అందించాలని అధికారులు సూచించారు.

## ప్రకృతిని రక్షించండి... మన భవిష్యత్తును రక్షించుకోండి"

పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది

గ్రామ సర్పంచ్ ఎడ్ల ప్రవళిక వినోద్

**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 5** ప్రకృతిని రక్షించండి... మన భవిష్యత్తును రక్షించుకోండి" అనేది సమాజానికి మార్గదర్శక సూత్రంగా మారాలని, నేటి సామూహిక ప్రయత్నాలు పచ్చని, ఆరోగ్యకరమైన రేపటిని నిర్ధారిస్తాయని మెంట్ రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ ఎడ్ల ప్రవళిక వినోద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.డిచ్పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా



గ్రామ సర్పంచ్ ఎడ్ల ప్రవళిక వినోద్ గ్రామసభ నిర్వహించి పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులతో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం ప్రతి పౌరుడి సమిష్టి బాధ్యత అని నొక్కి చెప్పారు. చెట్లు జీవానికి పునాది అని, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తును అందించడానికి పచ్చదనాన్ని పెంచడం అత్యవసరం అన్నారు.ప్రజలు, యువత, విద్యార్థులు, రైతులు, సామాజిక సంస్థలు మొక్కలు నాటే కార్యక్రమాలలో పాల్గొనాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వాడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల ప్రవళిక వినోద్ తో పాటు ఉప సర్పంచ్ పోతనోల్ల సురేష్ వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ బద్దం అశోక్ గ్రామ యువకులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల ఆనంద్, ధర్మ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేస సాయన్న, యువజన సంఘాలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ సామగ్రి అందజేత

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, జూన్5:**మండలశీలోని నాగేంద్ర నగర్ గ్రామ యువకులు వాలీబాల్ ఆడటానికి అవసరమైన సామగ్రిని అందించాలని కోరగా, గుమ్మిర్యాల్ సర్పంచ్ జమున సంజీవ్ యాదవ్, నాగేంద్ర నగర్ ఉప సర్పంచ్ షేక్ జాకీర్ వెంటనే స్పందించి వాలీబాల్ తో పాటు నెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ షేక్ జాకీర్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా



రాణించాలని, క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అలాగే యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. యువత అభ్యర్థనకు వెంటనే స్పందించి క్రీడా సామగ్రిని అందించిన సర్పంచ్ జమున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ షేక్ జాకీర్‌లకు నాగేంద్ర నగర్ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఎర్రాజీ హరీష్ పలువురు యువకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాన్సూన్ (ప్రకృతి వైపరీత్యాలు) నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్

## మాన్సూన్ సీజన్లో అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా విధులు నిర్వహించాలి



**నిజామాబాద్ ప్రజాజ్యోతి జూన్ 5 నిజామాబాద్** పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రాబోయే రోజులలో మాన్సూన్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని భారీ వర్షాలు , ఆకస్మిక వరదలు , చెరువులు వాగులు పొంగిపొర్లడం , రహదారులు దెబ్బతినడం , చెట్లు మరియు విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీస్ శాఖ చేపట్టాల్సిన ముందస్తు చర్యలు , అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన విధానంపై పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్., కమిషనరేట్ పరిధిలోని అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణాలు , ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వరదలకు గురయ్యే లోతట్టు ప్రాంతాలు , ప్రమాదకర వంతెనలు , వాగులు , చెరువులు , కాలువలు , జలాశయాలు , పురాతన ఇండ్లు విరిగిపడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు , అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని , వరద నీటిలో ప్రజలు , వాహనాలు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని , లైఫ్ జాకెట్లు , రోపులు , టార్చిలైట్లు , పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ , కమ్యూనికేషన్ పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో జిల్లా యంత్రాంగం , రెవెన్యూ , మున్సిపల్ , అగ్నిమాపక , వైద్య మరియు విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు , భద్రతా సూచనలు అందించాలని , తప్పుడు ప్రచారాలు మరియు వదంతులను వెంటనే ఖండిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ , ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని , అత్యవసర సమాచారం అందిన వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ ఏసీపీలు ప్రకాష్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ , మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , మల్లేష్ , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య , పి.సి.ఆర్ ఇన్స్పెక్టర్ వీరయ్య , సీఐలు , ఎస్. హెచ్. ఓ లు ఐటీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్







**కామారెడ్డి ప్రతినిధి జూన్ 05. (ప్రజాజ్యోతి)** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సమయమంత్రి చంద్రశేఖర్ శర్మ సంపాదకత్వంలో వెలువడిన పర్యావరణ ప్రత్యేక సంచికను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమం లో డిపిఆర్ఓ తిరుమల, ఏవో వరప్రసాద్, తెలుగు ప్రభ స్టాఫ్ రిపోర్టర్ సాయిబాబా , ఐలేని రాజు రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ కేతు రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు -- పచ్చదనం పెంపుపై సంకల్పం

## మండల కేంద్రంలో ఘనంగా పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

## మొక్కలు నాటి పచ్చదనం పెంపుపై ప్రజాప్రతినిధుల ప్రతిజ్ఞ

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత -- అధికారుల పిలుపు

## కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపే శాశ్వత పరిష్కారం

## విద్యాసంస్థలు, గ్రామాల్లో విస్తృత మొక్కల నాటాలని సూచన



**సిరికొండ( ప్రజా జ్యోతి) జూన్ 5** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది కలిసి మొక్కలు నాటి పచ్చదనం పెంపుపై తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మొక్కను నాటి "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత" అని స్పష్టం చేశారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని వారు సూచించారు. అధికారులు మాట్లాడుతూ, పచ్చదనం పెంపు ద్వారానే ఆరోగ్యకరమైన భవిష్యత్ సాధ్యమని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలల పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపే శాశ్వత పరిష్కారం అని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్కను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారంతా మొక్కల సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం స్థానికంగా పర్యావరణ చైతన్యాన్ని మరింత పెంచిందని పాల్గొన్న వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఎమ్మార్వో రవీంద్రరావు, గ్రామసర్పంచ్ సంద్ర లతా శంకర్ ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డ హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రైమరీ హెడ్మాస్టర్ శ్రీనివాస్ సభ్యులు తలారి హేమంత్, గంభీరావుపేట అఖిల్ అరికెల సావిత్రి కొమ్మటి గంగాధర్, భూక్యా గంగాధర్ మేకల సుమన్ సంధ్య గుద్దేటి లక్ష్మి పంచాయతీ కార్యదర్శి తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు

# గడ్డు కాలమే..

-మొదటిపేజీ తరువాయి

ఎత్తి పోయడం ద్వా రా కాళేశ్వరం నీళ్లు ఎదురెక్కి శ్రీరాంసాగర్‌ను ముద్దాడతాయి. ఇలా అవసరానికి అనుగుణంగా ఎస్సారెస్పీలో 60 టీఎంసీలు మేర నీటిని నిల్వ చేసుకునేలా పునరుజ్జీవ పథకం నిర్మాణం జరిగింది. ఫలితంగా వర్షాభావ ముప్పు, కరువు ఛాయల నుంచి సులువుగా బయట పడే అవకాశం ఏర్పడింది. కటిక కరువులో ఆశాదీపంలాంటి పునరుజ్జీవ పథకాన్ని మరుగన పడేసి రేవంత్‌రెడ్డి సర్కారు కాలాయాపన చేస్తోంది. నీళ్లను ఎత్తిపోసి ఎస్సారెస్పీని నింపి రైతులకు కొండంత ధైర్యం కల్పించాల్సి ఉండగా, కుట్రపూరిత రాజకీయాలతో రైతుల ఉసురు తీసుకుంటున్నారు. మోటార్లు రయ్‌మంటూ నడిస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల నీతిని అవలంభిస్తోందని రైతులు మండిపడుతున్నారు.

### డెడ్‌స్టోరీజీకి ఎస్సారెస్పీ..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు. నీటి నిల్వ సామర్థ్యం 80.50 టీఎంసీలుగా ఉంది. ప్రస్తుతం ఎస్సారెస్పీలో 1065 అడుగులతో కేవలం 15.88 టీఎంసీలు నీళ్లు మాత్రమే నిల్వ ఉన్నాయి. కాకతీయ ప్రధాన కాలువ ద్వారా 300, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల చొప్పున ప్రస్తుతం రోజూవినియోగిస్తున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతల మూలంగా నిత్యం 410 క్యూసెక్కుల నీరు ఆవిరవుతున్నట్లుగా ఇరిగేషన్ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే కొద్ది రోజుల్లోనే మరింత నీటి నిల్వ తగ్గే ప్రమాదం పొంచి ఉంది. జూన్ నెలతో వానాకాలం ప్రారంభమైంది. నెల రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు లేవు. నైరుతి రుతుపవనాలతో కొద్దిగా వర్షాలు కురుస్తాయని చెబుతున్నప్పటికీ ఆశాజనకంగా వరదను తీసుకు వచ్చే అవకాశం లేదు. జూలై, ఆగస్టు నెలలోనూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితి తీవ్రంగా ఉండొచ్చని భారత వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఈ పరిస్థితిలో 15.88 టీఎంసీలను సాగు, తాగునీటికి ఎలా వాడుతారు? అన్నది ప్రశ్నార్ధకంగా మారింది. కాంగ్రెస్ పాలకులకు ఎస్సారెస్పీ దిగువ ఆయకట్టు రైతుల పరిస్థితిపై కనీసం ధ్యాస లేకుండా పోయింది. వానాకాలం ముంచుకొచ్చినప్పటికీ కనీసం రివ్యూ మీటింగ్ పెట్టలేదు. వానలు పడకపోతే ఏం చేయాలో ప్రణాళికలు రచించలేదు. డెడ్ స్టోరీజీ ముప్పు నుంచి బయట పడేందుకు ఎలాంటి వ్యూహాలను సిద్ధం చేసుకోకపోవడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ముందు చూపు, భవిష్యత్తు అవసరాలపై కనీస అవగాహన లేకపోవడంతో కాంగ్రెస్ సర్కారుపై రైతులంతా దుమ్మెత్తి పోస్తున్నారు.

# కాలం కలిసొచ్చేనా..?

**ఆదిలాబాద్ :** వానకాలం సీజన్ మరో వారం రోజుల్లో ప్రారం భం కానుంది. రైతులు భూములు సిద్ధం చేసి విత్తనాలు నాటేందుకు ఎదురు చూస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో గతేడాది వానకాలం రైతులకు కలిసిరాకపోవడంతో ఈ ఏడాది ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలో ఏటా వానకాలంలో 5.40 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయి. నల్లరేగడి భూములు, అధిక వర్షపాతం కారణంగా పత్తిని ఎక్కువగా సాగు చేస్తారు. దా దాపు 4 లక్షల ఎకరాల్లో పండిస్తారు. సోయా, కంది, మక్క పంటలు వేస్తారు గతేడాది ఆగస్టు లో కురిసిన భారీ వర్షాల వల్ల చేతికొచ్చిన సో యా, పత్తి పంటలు నష్టపోవాల్సి వచ్చింది. పం ట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల సాయం అందిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్ర కటించినా పరిహారం అందలేదు. పత్తి దిగుబడు లు సగానికి పడిపోగా సోయా రంగుమారడంతో ప్రభుత్వం నాణ్యత పేరిట కొనుగోలు చేయకపోగా ప్రైవేటులో విక్రయించి నష్టపోయారు. పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) నిబంధనలు విధించడంతో మద్దతు ధరకు విక్రయించుకోలేని దుస్థితి నెలకొన్నది.

### పెట్టుబడి కోసం తిప్పలు

ప్రభుత్వం యాసంగిలో రైతుభరోసాను కేవలం రెండెకరాలకు విడతలవారీగా పంపిణీ చేసింది. 40 రోజుల్లో నిధులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. గడువు ముగిసినా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదు. గతంలో రెండు పంటల రైతుభరోసాతోపాటు ఈ ఏడాది యాసంగి డబ్బులు పంపిణీ కాకపోవడంతో రైతులు వానకాలం రైతుభరోసాపై ఆశలు వదులుకున్నారు. యాసంగిలో శనగ కొనుగోళ్లను ప్రభుత్వం సగంలో నిలిపివేయగా.. జిల్లాలో జొన్నల విక్రయించడానికి మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.

# ఆధారాలు లేని అబద్ధాలు చెప్తే కామారెడ్డి ప్రజలు ఎవరు నమ్మరు -- గడ్డం చంద్రశేఖర్ రెడ్డి...



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 05. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, షబ్బీర్ అలీ పై గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేసిన ?4 కోట్ల లంచం ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇవి కేవలం రాజకీయ ఉనికి కోసం, పబ్లిసిటీ పిచ్చితో చేసిన పూర్తి అవాస్తవ, నిరాధార, దిగజారుడు ఆరోపణలు. ?4 కోట్లు తీసుకున్నారని నోటికొచ్చినట్టు మాట్లాడటం కాదు, దానికి సంబంధించిన ఒక్కటంటే ఒక్క ఆధారం నీ దగ్గర ఉందా? ఉంటే బయటపెట్టు, అంతేకాని గాలిలో దీపాలు పెట్టాలని చూడకు. మున్సిపాలిటీలో మీము వచ్చాము అని ఓర్వలేక నీ అనుచరులతో కేసులు వేసిన విషయాలు మర్చి పోయావా?కామారెడ్డి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఈ రకమైన బురదజల్లే రాజకీయాలకు తెరలేపావు.నీ వ్యక్తిగత స్వార్థం కోసం నాయకుల వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తే ఇక పై ఊరుకోం. గత 40సంవత్సరాలనుండి కామారెడ్డి నియోజకవర్గంని మౌలిక వసతుల రూప కల్పనలో షబ్బీర్ అలీ పాత్ర ఎలాంటిదో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. కామారెడ్డి నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో సర్పంచ్‌లను గెలిపించిన ఘనత షబ్బీర్ అలీ ది. ఆయన నైతికతపై వేలెత్తి చూపించే స్థాయి, అర్హత చంద్రశేఖర్ రెడ్డికి అస్సలు లేదు. "రాజకీయాల్లో విమర్శలు ఉండాలి, కానీ అవి వ్యక్తిగత దూషణలుగా, నిరాధారమైన ఆరోపణలుగా మారితే ఇక పై చట్టపరమైన పరిణామాలు తీవ్రంగా ఉంటాయి." నోరుంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే కామారెడ్డి కాంగ్రెస్ శ్రేణులు,ఇక్కడి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.చంద్రశేఖర్ రెడ్డి తాను చేసిన అవాస్తవ ఆరోపణలపై బేషరతుగా క్షమాపణ చెప్పి, స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ నుండి రాజకీయాల నుండి తప్పుకుంటే మంచిది. కామారెడ్డి వ్యాప్తంగా ఆయన వైఖరిని నిరసిస్తూ ప్రజల ముందు ఎండగడతాం.పార్టీ క్రమశిక్షణా సంఘం వెంటనే స్పందించి, ఇతనిని కాంగ్రెస్ పార్టీ నుండి శాశ్వతంగా తొలగించాలని కోరుతున్నాం. సత్యానికి రంగులు పూయలేవు అబద్ధాల చంద్రశేఖర్ రెడ్డి ఇక పై పప్పులు కామారెడ్డిలో ఉడకవు! ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి






**కామారెడ్డి ప్రతినిధి జూన్ 05. (ప్రజాజ్యోతి)** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మానిటరింగ్ అధికారులు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్న ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగకుండా ఎప్పటికప్పుడు లిఫ్టింగ్ చేపట్టాలని తెలిపారు. కొనుగోలు వివరాలను ట్యాబ్‌లలో వెంటనే నమోదు చేయాలని, పెండింగ్ ఎంట్రీలు లేకుండా చూడాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలలో జాప్యం వల్ల రైతులకు చెల్లింపులు ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

**ట్యాబ్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి**


**మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే అన్‌లోడింగ్ చేయాలి**

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు:**

మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుంచి తరలించిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడింగ్ చేసి నిల్వ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్‌లోడింగ్‌లో జాప్యం జరిగితే లిఫ్టింగ్ ప్రక్రియ దెబ్బతింటుందని, తద్వారా కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ధాన్యం కొనుగోలు, లిఫ్టింగ్, అన్‌లోడింగ్, ట్యాబ్ ఎంట్రీల ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బంది, సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా ఈ ప్రక్రియను వేగవంత చేయాలని ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మానిటరింగ్ అధికారులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# పోలవరం బ్యాక్వాటర్ భద్రాద్రి జిల్లాకు ముప్పు

**భద్రాద్రి కొత్తగూడెం :** పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ముప్పు ఉంటుందని, అక్కడ ప్రజల్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని రాష్ట్ర బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందానికి(పీపీఏ) లేఖ రాశారు. రెండు రోజులుగా పీపీఏ బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ముంపు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని హరీశ్‌రావు కోరారు. ఆ లేఖను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో పీపీఏ బృందం సభ్యులకు స్థానిక భద్రాచలం, పినపాక నియోజకవర్గాల బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఇప్పటికే చాలా సంస్థలు సర్వేలు చేసి రెండు నియోజకవర్గాల్లో 36 గ్రామాలు ముంపునకు గురవుతాయని వెల్లడించాయని, ముంపు గ్రామాల బాధితులకు తక్షణమే పరిహారం అందజేయాలని, ఏటా వచ్చే వరదల వల్ల భద్రాచలం ప్రాంతంలోని ఆయా గ్రామాల ప్రజలు ఇప్పటికే నష్టపోతున్నారని, గోదావరి కరకట్టల ఎత్తు పెంచి ముంపు నుంచి ప్రజలను కాపాడాలని, తూతూమంత్రంగా సర్వే చేయకుండా సర్వే చేసిన రిపోర్టును ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. 2022లో బ్యాక్‌వాటర్ వల్ల నష్టపోయిన భద్రాచలం ముంపు బాధితులు దాదాపు లక్ష మందికి తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో తరచూ నీటమునిగిపోతున్న 2వేల కుటుంబాలకు పరిహారం ఇవ్వడంతోపాటు ప్రత్యేక వసతి కల్పించాలన్నారు. రెండు ప్రాంతాల్లో భూములు కోల్పోతున్న రైతులకు కూడా పరిహారం అందించాలన్నారు. ఇందుకోసం భద్రాచలంలో



బ్యాక్‌వాటర్‌కు సంబంధించిన అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ఏటా వచ్చే వరదల బ్యాక్‌వాటర్ వల్లనే భద్రాచలం, బూర్గంపాడు, సారపాక, అశ్వాపురం, దుమ్ముగూడెం ప్రాంతాలు చాలా తొందరగా నీటమునిగి పోతున్నాయన్నారు. గతంలో కూడా ఇలాంటి సర్వేలు చేయడం వల్ల అప్పటి ఖమ్మంజిల్లాలో ఉన్న ఏడు మండలాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పటికీ వారికి పరిహారం రాక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. హరీశ్‌రావు రాసి పంపిన వినతిపత్రాన్ని కమిటీ సభ్యులకు అందజేసిన వారిలో భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, గోపిరెడ్డి రమణారెడ్డి, బిక్కసాని శ్రీను, సిరిపురం స్వప్న, మెందుగా లక్ష్మీనారాయణరెడ్డి, దారం కృష్ణారెడ్డి, పాటి అశోక్, భూక్యా కృష్ణ, సాంబ, వంశీ, జగదీశ్, సొసైటీ చైర్మన్లు, ఇతర నాయకులు ఉన్నారు

# పచ్చిరొట్ట ఎరువులతో బహుళ ప్రయోజనాలు

## ఏదులాపురం సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్

**ఖమ్మం :** పచ్చిరొట్ట ఎరువులతో సాగు రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని ఏదులాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సహకార సంఘం కార్యాలయం ఆవరణలో సాగు రైతులకు పచ్చి రొట్ట ఎరువుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమా నాగేష్, ఇతర పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. భూమిలో సారాన్ని పెంచేందుకు రసాయనక ఎరువుల వాడకం తగ్గించేందుకు పచ్చిరొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తద్వారా రైతులకు పెట్టుబడి భారం తగ్గి పంట దిగుబడులు పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి పచ్చి రొట్టె ఎరువులు కొనుగోలు చేసి భూములలో




వేసుకోవాలని ఆయన సూచించారు. వేసవికాలం ముగిసిన తర్వాత పంట వ్యర్థాలను పంట పొలాల్లో కాల్చివేయొద్దని తద్వారా పర్యావరణం దెబ్బతినడంతో పాటు భూసారం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. సాగు రైతులకు తమ సొసైటీ ద్వారా పంట రుణాలు అందించడంతో పాటు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. భూమిలో తేమ శాతాన్ని గమనించి పత్తి ఇతర విత్తనాలను నాటుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కావ్య, పాలకవర్గ సభ్యులు మద్ది కళింగారెడ్డి, మట్టా శ్రీకాంత్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

### గోదావరిఖనిలో ఘనంగా కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు



**కోల్ సిటీ, జూన్ 5:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బీఆర్ఎస్ యువజన నాయకుడు పల్లె రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని నగరంలోని పలు ఆశ్రమాల్లో వేడుకలను నిర్వహించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్యతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆశ్రమాల్లోని వృద్ధులకు, పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ కోలేటి దామోదర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ గా తన పదవితోపాటు పోలీస్ శాఖకు వన్నె తీసుకవచ్చాడని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో కోలేటి శ్రీను, పీటీ స్వామి, నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెలిశెట్టి నటరాజ్, వెంకటరమణ, సంపత్, మహేష్, నవీన్, అజయ్, నిఖిల్, ఫణి, నవీన్, రాంబాబు, యశ్వంత్ రెడ్డి, శ్రీరామ్, కార్తికేయ, ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి : చాడ వెంకట్ రెడ్డి



**వేములవాడ :** తెలంగాణ రాష్ట్ర విభజన తీరును వక్రీకరిస్తూ మాట్లాడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ లో శుక్రవారం ప్రారంభించగా ఆయన హాజరై మాట్లాడారు. 12 సంవత్సరాల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర విభజనను మరోసారి వక్రీకరించి మాట్లాడడం సరికాదని అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల జాగిరే తెలంగాణ రాష్ట్రమని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. ఆవేశానికి కేరాఫ్ గా నిలిచిన పవన్ కళ్యాణ్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు లాంటి మేధావుల పై ఆంధ్రప్రదేశ్ లో కేసులు నమోదు చేయడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఎన్డీఏ కూటమి కూడా తెలంగాణలో అడుగుపెట్టేందుకు చూస్తుందని ఇందులో భాగంగానే పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు అర్థం చేసుకోవచ్చు అని కూడా అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ పాలనలో సామాజిక న్యాయం పూర్తిగా కొరబడిందని మండిపడ్డారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో ఎట్లా గెలవాలనే దానిపైన దృష్టి ఉంది కానీ రాజ్యాంగంలోని ప్రజలకు కావాల్సిన కూడు, గూడు, నీడ, విద్య, వైద్యం విధానంలో ప్రభుత్వం పనిచేయడం లేదని విమర్శించారు. దేశంలోని సంపద నలుగురు దగ్గరే మూలుగుతోందని ఆరోపించారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపెల్లి జిల్లాల సిపిఐ జిల్లా కార్యదర్శులు సుదర్శన్, శ్రీనివాస్, సదానందం, విశ్వనాథం, రాష్ట్ర నాయకులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, శంకర్, నాయకులు వేణు, రాములు తదితరులు ఉన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు పాటుపడుదాం



**ఓదెల :** ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల జూనియర్ సివిల్ కోర్టులో శుక్రవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా న్యాయమూర్తిని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి లభించిన విలువైన సంపద పర్యావరణం అని, దానిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని, సహజ వనరుల సంపదను భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ గౌడ్, అడ్వకేట్లు సత్యనారాయణ, అంబాల రాజు, సూపరింటెంట్ ఆసరి శ్రీనివాస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### భూ సర్వే కోసం రూ.25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్

**కరీంనగర్ :** భూమి కొలతల కోసం లంచం తీసుకున్న మండల సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విడతల వారిగా బాధితుడు నుంచి రూ. 25 వేలు తీసుకున్న మండల సర్వేయర్ ఎక్కలదేవి కుమార స్వామితో పాటు, మరో ఇద్దరు ప్రైవేట్ సర్వేయర్లు తీగల రాజేశ్, వంగ విహిత్ రెడ్డిని పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం అమ్మన్‌గుర్తి గ్రామానికి చెందిన బాధితుడు తన భూమికి సంబంధించిన సర్వే చేయాలని సంప్రదించగా గత మే నెల నుంచి మూడు విడతలుగా మండల సర్వేయర్ లంచం తీసుకున్నాడు. ముగ్గురిపై కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వివరించారు.

# పుప్పాలగూడలో హైడ్రా భారీ ఆపరేషన్

**200 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్**
**రూ. 30 వేల కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రాహైకోర్టు తీర్పు మేరకు హైడ్రా రక్షణ చర్యలు**
**250 కోట్ల సంవత్సరాల చరిత్రను కాపాడిన హైడ్రాప్రపంచ పర్యావరణ దినోత్సవానికి హైడ్రా నీరాజనం**



**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ప్రకృతిని పరిరక్షిస్తూ చారిత్ర రాళ్ల గుట్టలతో పాటు.. అతి పురాతన రాతి గుహలు, వాటి మధ్యన ఉన్న చెట్టూ.., చేమను హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ – ఖాజాగూడ సరిహద్దుల్లో శుక్రవారం 198 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 250 కోట్ల సంవత్సరాల చారిత్రక రాళ్ల గుట్టలు కూడా ఉన్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎం డీ ఏకు కేటాయించిన 200ల ఎకరాలు కూడా ఉన్నాయి. చారిత్రక గుట్టలను కాపాడాలని కోరుతూ దశాబ్దాలుగా సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు పోరాడుతున్నారు. హైకోర్టును కూడా వీరు ఆశ్రయించారు. ఈ మేరకు రాతి గుట్టలతో పాటు.. ప్రభుత్వ భూమిని కాపాడాలని 2019లో మున్సిపల్, రెవెన్యూ శాఖలకు హైకోర్టు ఆదేశించింది. హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడం జాప్యం కావడంతో కబ్జాలకు ఆస్కారం ఇచ్చినట్టయ్యింది. ఇదే విషయాన్ని సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో గతంలోనే పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకుని శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ భూమి విలువ రూ. 30వేల కోట్లు వరకూ ఉంటుందని అంచనా.× రెవెన్యూ రికారక్డుల మేరకు..సర్వే నంబరు 452/1 లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అలాగే 454/1 సర్వే నంబరులో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మొత్తం 293.05 ఎకరాలు కాగా.. ఇందులో 263.05 ఎకరాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎండీఏకు కేటాయించింది. రెండు గ్రామాల మధ్య ఓవర్ల్యాప్ ఇష్యూలతో 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. దీంతో హెచ్ ఎం డీఏకు 200ల ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఇవే చారిత్రక గుట్టల ప్రాంతంలో వివిధ దేవాలయాలకు 5 ఎకరాలు కేటాయించగా.. దర్గాకు 5 ఎకరాలు అప్పజెప్పినట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఇలా ఎవరికి కేటాయించిన భూములు పోగా.. 200 ఎకరాల హెచ్ ఎం డీ ఏ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు కోరిన విధంగా అక్కడ చారిత్రక బండ రాళ్లను కూడా హైడ్రా కాపాడినట్టయ్యింది. మంచి వ్యూ పాయింట్తో ..ఎంతో ఎత్తుగా.. సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, 250 కోట్ల సంవత్సరాల చరిత్ర గల కొండలను కాపాడి ప్రకృతిని పరిరక్షించారంటూ రాక్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాను కొనియాడారు. రాళ్ల గుట్టలతో పాటు పలు ఆలయాలున్న చారిత్రక స్థలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాపాడిన హైడ్రా కు ప్రజలతో పాటు భక్తులు, పర్యావరణ ప్రేమికులు అభినందనలు తెలిపారు. దశాబ్దాల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవను అభినందించారు. ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒక పక్క ఎత్తైన కొండ.. దిగువ భాగంలో ఉన్న భగీరథమ్మ చెరువు సిద్ధమైతే.. ప్రముఖ పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతుందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అర్బన్ ఆక్సిజన్ పార్క్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ కె.హైమావతి,సిపి రష్మీ పెరుమాళ్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఎఫ్ఓ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ధరిపల్లి చంద్రం,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు…. .పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్టు విలువ తెలుసా అనే పోస్టర్ ఆవిష్కరించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం లాంచనంగా ప్రారంభించాం. ప్రపంచమే కుగ్రామంగా మారుతున్న వేళ పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటాలిమొక్కలు నాటడం కార్యక్రమంగా కాదు మన జీవితంలో భాగస్వామ్యం కావాలి.హుస్నాబాద్ నియోజకవర్గం లో 280 మహిళా సంఘాలకు 13 రకాల వస్తువులు గవర్నర్ గారి చేత మీద స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.500 హోటల్స్ కి గ్లాస్ లు పంపిణీ చేశాం హుస్నాబాద్ మున్సిపాలిటీ,సూర్యాపేట తో కలిసి అవార్డు తీసుకుంటుందిదిల్లీలో కాలుష్యంతో నివసించే పరిస్థితి లేదు.తెలంగాణ లో అలాంటి పరిస్తితి రాకుండా ముఖ్యమంత్రి ఈవి పాలసీ తీసుకొచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సున్నా టాక్స్ అమలు చేస్తున్నాం.మొక్కలు నాటడానికి అన్ని గ్రామాల్లో ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాంప్రజలందరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి.




ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్, జిల్లా అటవీ శాఖ అధికారి సంధ్యారాణి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, స్థానిక సర్పంచ్ బాలరాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి రవీందర్, జిల్లా అధికారులు, సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో నకిలీ వైద్యుడి క్లినిక్ పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ దాడి



**హనుమకొండ** హనుమకొండ జిల్లా యేనుగులగడ్డ ఇంద్రానగర్లో నకిలీ వైద్యుడి క్లినిక్పై డీసీఏ అధికారుల దాడి.బత్తుల రాజు కుమార్ అనే వ్యక్తి సరైన అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తింపు.ఫస్ట్ ఎయిడ్ క్లినిక్లో అక్రమంగా నిల్వ ఉంచిన మందులను స్వాధీనం చేసుకున్న అధికారులు. మొత్తం 41 రకాల మందులు, అందులో 35 రకాల ఇన్స్టిట్యూషనల్ సప్లై మందులు గుర్తింపు.యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు,నొప్పి నివారణ మందులు,ఐవీ ఫ్లూయిడ్స్, బీపీ మందులు స్వాధీనం. స్వాధీనం చేసుకున్న మందుల విలువ సుమారు రూ.10,000.క్లినిక్లో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్ల వినియోగం ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని డీసీఏ హెచ్చరిక. మందుల నమూనాలను సేకరించి విశ్లేషణకు పంపిన అధికారులు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీఏ వెల్లడించింది.లైసెన్స్ లేని వ్యక్తులు, క్వాక్లకు మందులు సరఫరా చేసే డీలర్లపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక.

## వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ లతో: జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం




**సిద్దిపేట :** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఫార్మసీ రిజిస్ట్రీ రోజు వారి టార్గెట్ పెట్టుకుని పూర్తి చెయ్యాలని ఏఈ ఓలను, ఫార్మసీ రిజిస్ట్రీ మానిటర్ చెయ్యాలని ఏఓ, ఏడి ఏ లను ఆదేశించారు. ఫార్మసీ రిజిస్ట్రీ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పలు పథకాలు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఏఓ పరిధిలోనీ సీడ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో 50 శాతం సన్న వడ్లు అమ్మేలాగా చూడాలని సన్న వడ్లను పెద్ద ఎత్తున ప్రమోట్ చెయ్యాలని ఆదేశించారు. గ్రామ సభలో రైతు సభలో సన్న వడ్లు పండించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.ప్రతి సారి వరి సాగు ఒక్కటే పండించడం ద్వారా భూమి సారం తగ్గుతుందని పంట మార్పిడి వైపు ప్రతి రైతు ఆలోచన చెయ్యాలని, వాణిజ్య పంటలు, చిరు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులను ప్రేరేపించాలని, తద్వారా రైతులు లాభం పొందడమే కాకుండా భూమి సారవంతంగా ఉంటుందని తెలిపారు

## వినుకొండ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

**హైదరాబాద్ :** వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఫేక్ జీవోల వ్యవహారంలో గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఆయన తమిళనాడులోని కాంచీపురంలో తలదాచుకున్నట్లు అందిన పక్కా సమాచారంతో సైబరాబాద్ స్పెషల్ టీమ్ అక్కడికి చేరుకుని ఆయనను అదుపులోకి తీసుకుంది. అనంతరం హైదరాబాద్కు తరలించి, వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్సీపీకి చెందిన కీలక నేత ఇలా పక్క రాష్ట్రంలో దొరకడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.హైదరాబాద్లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన గండిపేట పరిధిలో దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు బొల్లా బ్రహ్మనాయుడు అండ్ గ్యాంగ్ స్కెచ్ వేసినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు , ల్యాండ్ డాక్యుమెంట్లను సృష్టించి ఈ ల్యాండ్ కబ్జాకు తెరలేపారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఈ 10 ఎకరాల భూమి విలువ దాదాపు రూ. 1,500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. ఇంత భారీ మొత్తంలో నకిలీ పత్రాలతో ల్యాండ్ గ్రాబింగ్కు పాల్పడటం సైబరాబాద్ పరిధిలోనే అతిపెద్ద భూకుంభకోణాలలో ఒకటిగా నిలిచిందిగండిపేట భూమికి సంబంధించిన నకిలీ దస్తావేజుల వ్యవహారంపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదుతో సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణలోనే బొల్లా బ్రహ్మనాయుడు ప్రధాన సూత్రధారి అని తేలడంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసులు తన కోసం వెతుకుతున్నారని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యారు. అయితే సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు ఆయనను కాంచీపురంలో ట్రేస్ అవుట్ చేసి అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదువుతున్న తరుణంలో, ఇప్పుడు తెలంగాణలో కూడా కబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే అరెస్ట్ కావడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. వినుకొండ నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న బ్రహ్మనాయుడు.. హైదరాబాద్లో ఇంతటి భారీ ల్యాండ్ స్కామ్కు పాల్పడ్డారనే వార్త వినుకొండ స్థానిక పాలిటిక్స్ను కూడా షేక్ చేస్తోంది. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో సైబరాబాద్ పోలీసులు విచారణను వేగవంతం చేశారు.

## సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలి

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ**

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసారు. సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలని కోరారు. సింగరేణి సంస్థ ప్రకటించిన నిల్వలనుంచి సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు ఎలా మాయమైంది ? తాజాగా 1600 కోట్ల బొగ్గును రేవంత్ రెడ్డి మాయం చేశారు. స్టాక్ యార్డుల్లో ఉండాల్సిన బొగ్గును అప్పనంగా అమ్ముకున్నారు. 1600 కోట్ల విలువ చేసే బొగ్గు ఏమైందో వెంటనే తేల్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి వరుస కుంభకోణాలకు కేరాఫ్ గా మారింది. నైని కుంభకోణం నుంచి మొదలుకొని? వందల అక్రమాల విషయంలో కేంద్రం నుంచి స్పందన లేదు. నిలువలు తనిఖీ చేసే బొగ్గు గనుల శాఖ కానీ?కాగ్ అధికారులు కానీ ఇప్పటిదాకా ఎందుకు తనిఖీలు చేపట్టలేదు. ఈ అంశాన్ని మా పార్టీ లేవనెత్తినా కేంద్రం నుంచి స్పందన లేదు. సింగరేణి బొగ్గు.. తెలంగాణ ప్రజల ఆస్తి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సింగరేణిని మనుగడనే దెబ్బతీస్తున్నాయి. కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డి మిలాఖాత్ లేకుంటే వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఒక అఖిల పక్షాన్ని ఆయా గనుల వద్దకు పంపాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాని లేఖలో పేర్కొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. "ప్రకృతి మనకు జీవనాధారం, స్ఫూర్తి, భవిష్యత్తుకు మార్గదర్శకం. నేడు వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి" అని ఒక సందేశంలో పేర్కొన్నారు. ఒక మొక్క నాటడం, నీటిని ఆదా చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి చిన్నచిన్న చర్యలే రేపటి తరాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన భూమిని అందించగలవని పేర్కొన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు విద్యుత్ వాహన వినియోగం, గ్రీన్ ఎనర్జీ దిశగా సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం, అర్బన్ పార్కులు, చెరువుల పునరుద్ధరణతో హైదరాబాద్ నగరాన్ని నెట్–జీరో సిటీగా మార్చే లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్టు పేర్కొన్నారు

## 65అభివృద్ధి అంటే రోడ్లు బిల్డింగ్లు మాత్రమే కాదు, ప్రజలకు ఉపాధి కల్పించడమే నిజమైన అభివృద్ధి:

**మాజీ మంత్రి హరీశ్ రావు**

**సిద్దిపేట :** సిద్దిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్వితీయ ఎంటర్ప్రైజెస్ దుస్తుల తయారీ పరిశ్రమను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేవలం నాలుగు రోడ్లు,బిల్డింగ్లు, కాలేజీలు, గుళ్లు కట్టడం లేదా కొమటిచెరువు గట్టును అభివృద్ధి చేయడం మాత్రమే నిజమైన అభివృద్ధి కాదని, ప్రజలకు ఉపాధి కల్పించి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేయడమే అసలైన అభివృద్ధి అని స్పష్టం చేశారు. ఒక ప్రజాప్రతినిధిగా సిద్దిపేట మహిళలకు, గృహిణులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలనే తన కల టెక్ లైన్ మరియు అద్వితీయ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిజమవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల యూనిఫామ్స్ ఆర్డర్లతో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ, ఒక మహిళగా అద్భుతంగా రాణిస్తున్న టెక్ లైన్ అధినేత్రి భువనేశ్వరి కృషిని హరీశ్ రావు అభినందించారు. ఈ గొప్ప అవకాశాన్ని అంది పుచ్చుకుని, లాభాల కంటే పదిమందికి ఉపాధి చూపించాలనే ఉద్దేశంతో ప్రశాంత్ నగర్ లో ఈ పరిశ్రమను నెలకొల్పిన కో–ఆపరేటివ్ చైర్మన్ తోట శ్రీకాంత్ రెడ్డి, బృందాన్ని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ప్రస్తుతం ఇక్కడ 70 మంది మహిళలు పని చేస్తున్నారని, త్వరలోనే 100 మంది స్టిచ్చింగ్, మరో 100 మంది ప్యాకింగ్ విభాగాల్లో మొత్తంగా 200 మంది మహిళలకు ప్రత్యక్షంగా ఉపాధి లభించనుందని ఆయన తెలిపారు.

## మిర్యాలగూడలో పెను విషాదం.. సిలిండర్ పేలి ముగ్గురి మృతి

**నల్గొండ :** మిర్యాలగూడలో పెను విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ముగ్గురు కుటుంబసభ్యులు సజీవ దహనం అయ్యారు. అమ్మమ్మ, మనవడు, మనవరాలు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలాల్వాడకు చెందిన చంద్రకళ, సైదులు భార్యాభర్తలు. సైదులు అనారోగ్యం కారణంగా నెలరోజుల క్రితం చనిపోయాడు. చంద్రకళ పెద్ద కూతురు ధనమ్మ భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. దీంతో ధనమ్మ తన ఇద్దరు పిల్లలు లక్ష్మణ్(16), ప్రణతి(14)తో పుట్టింట్లోనే ఉంటోంది.మూడు రోజుల క్రితం ఇళ్లలో పని చేసేందుకు పుణె వెళ్లింది. గురువారం రాత్రి చంద్రకళ.. మనవడు, మనవరాలితో ఇంట్లో నిద్రిస్తుండగా షార్ట్ సర్క్యూట్ అయింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల వారు మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ పేలింది. ముగ్గురూ మంటల్లో చిక్కుకుని సజీవ దహనం అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయకచర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. పోలీసులు మూడు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు..

## బిజినెస్

### భారత్‌లో కొత్త టాక్సీ సర్వీస్ - ప్రత్యేకతలివే!





వియత్నాంకు చెందిన మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్.. గ్రీన్ ఎస్ఎమ్, భారతదేశంలో గ్రీన్ ఎస్ఎమ్ లిమో టాక్సీ సర్వీస్‌ను అధికారికంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సర్వీస్ కేవలం ఢిల్లీలో మాత్రమే అందుబాటులో ఉంది. తరువాత దశలవారీగా దేశం మొత్తం విస్తరించనుంది. గ్రీన్ ఎస్ఎమ్ కంపెనీ తన సేవలను వియత్నాం దేశంలో మాత్రమే కాకుండా.. లావోస్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాలలో కూడా విస్తరించింది. ఇప్పుడు భారతదేశంలో అడుగుపెట్టింది. సురక్షితమైన, నమ్మకమైన, అధిక నాణ్యత గల మొబిలిటీ ఎంపికను అందించడంతో పాటు.. డ్రైవర్లకు స్థానిక ఉపాధి అవకాశాలను కూడా కల్పించడమే తమ లక్ష్యమని కంపెనీ చెబుతోంది. గ్రీన్ ఎస్ఎమ్ లిమో అనేది.. ప్రయాణీకుల రవాణా కోసం అభివృద్ధి చేసిన ఏడు సీట్ల ఎలక్ట్రిక్ కారు. ఈ కార్లలో ప్రయాణికుల కోసం త్రాగునీరు, వెట్ టిష్యూలు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల భద్రత కోసం సంస్థ.. తమ వాహనాలలో 'సెక్యూర్-టు-సేఫ్' భద్రతా వ్యవస్థను అమర్చినట్లు వెల్లడించింది. గ్రీన్ ఎస్ఎమ్ లిమోలో కెమెరాలు, ఏఐ బేస్డ్ ఫీచర్స్ మాత్రమే కాకుండా.. డ్రైవర్లు, ప్రయాణీకులిద్దరి కోసం ఎమర్జెన్సీ సపోర్ట్ బటన్స్ ఉంటాయి. కాగా.. కంపెనీ తమ డ్రైవర్లకు ఎలక్ట్రిక్ వాహన నిర్వహణ, రహదారి భద్రత, కస్టమర్ సర్వీస్‌లో శిక్షణ ఇస్తామని కూడా పేర్కొంది. భారతదేశంలోని వినియోగదారులు యాప్ స్టోర్, గూగుల్ ప్లే రెండింటిలోనూ లభించే గ్రీన్ ఎస్ఎమ్ యాప్ ద్వారా గ్రీన్ ఎస్ఎమ్ లిమో రైడ్‌ను బుక్ చేసుకోవచ్చు.

### రూ.6,000 కోట్ల డీల్
### ఐనాక్స్ క్లీన్ చేతికి వేనా ఎనర్జీ



**న్యూఢిల్లీ:** ప్రయివేట్ రంగ కంపెనీ ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ తాజాగా వేనా ఎనర్జీ ఇండియా కొనుగోలుకి ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా 6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను సొంతం చేసుకోనుంది. సంబంధిత వర్గాల అంచనా ప్రకారం ఒప్పందం విలువ రూ. 6,000 కోట్లుకాగా.. వేనా ప్రస్తుతం 1.2 గిగావాట్ల నిర్వహణలోని ఇంధన ఆస్తులతోపాటు.. త్వరలో ప్రారంభంకానున్న చివరి దశ అభివృద్ధిలోని 1.8 గిగావాట్ల ప్రాజెక్టులను కలిగి ఉంది. వీటికి జతగా మరో 3 గిగావాట్ల అభివృద్ధి దశ ప్రాజెక్టులు సైతం ఉన్నట్లు ఐనాక్స్ క్లీన్ వెల్లడించింది. అంతేకాకుండా విద్యుత్ కొనుగోలుకి సోలార్ ఎస్ఈసీఐ, గుజరాత్ ఉర్జా వికాస్ నిగమ్ తదితర వా ణిజ్య, పారిశ్రామిక క్లయింట్లుసహా.. ప్రభుత్వ రంగ పంపిణీ సంస్థలతో ఒప్పందాలను కలిగి ఉంది.

# స్టాక్ మార్కెట్ల చరిత్రలో మరో భారీ స్కాం..
## రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో రూ 15 లక్షల కోట్ల మోసం!




**ముంబై/బెంగళూరు :** బంగారం శుద్ధి, ఆభరణాల మార్కెట్‌లో దిగ్గజంగా పేరొందిన బెంగళూరుకు చెందిన రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. భారీ కుంభకోణానికి పాల్పడిందని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఆరోపిస్తున్నది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన బడా కంపెనీల్లో ఒకటిగా వెలుగొందుతున్న ఈ సంస్థలో ఏకంగా రూ.15.15 లక్షల కోట్ల ఆర్థిక అవకతవకలు ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. కాగా, సెబీ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ఈ స్కామ్.. నిజమేనని తేలితే భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలో చోటుచేసుకున్న భారీ మోసాల్లో ఇది కూడా ఒకటి అవుతుంది.

**ఇదీ సంగతి..**

2024 మార్చిలో సెబీకి ఓ వాటాదారుడి నుంచి ఫిర్యాదు అందింది. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ నుంచి గత కొన్నేండ్లుగా తప్పుడు ఆదాయ ప్రకటనలు వస్తున్నాయన్నది దాని సారాంశం. ఈ క్రమంలోనే సెబీ ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లను నిర్వహించింది. ఇందులో భాగంగానే బుధవారం ఇందుకు సంబంధించి 109 పేజీల మధ్యంతర ఉత్తర్వును జారీ చేసింది. అందులో 2020-21 నుంచి 2024-25 మధ్య సంస్థ ప్రకటించిన ఆర్థిక వివరాలకు, వాస్తవ గణాంకాలకు భారీగా తేడాలున్నట్టు పేర్కొన్నది. కంపెనీ చూపిన ఏకీకృత ఆదాయాల్లో 97-99 శాతం విదేశాల నుంచే వచ్చినట్టున్నది. ఈ నేపథ్యంలోనే స్విట్జర్లాండ్‌లోని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అనుబంధ సంస్థ వాల్కంబీ పేరును ప్రస్తావించింది. అయితే ఆడిటర్లు ఈ సంస్థ ఆదాయం రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చెప్పినట్టుగా లేదని గుర్తించారని సెబీ స్పష్టం చేసింది. ఇక 2020-21, 2024-25 మధ్య రూ.15.18 లక్షల కోట్ల ఏకీకృత ఆదాయాన్ని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రకటించింది. ఇందులో రూ.15,15,385 కోట్లు (99.8 శాతం) వాల్కంబీ వంటి విదేశీ అనుబంధ సంస్థల నుంచే పొందినట్టు పేర్కొన్నది. కానీ సెబీ దర్యాప్తులో అది అవాస్తవం అని తేలింది. ఇదిలావుంటే రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చైర్మన్, ఎండీ రాజేశ్ మెహెతా.. సెబీ రిజిస్టర్డ్ బ్రోకరైన అఫ్లూయెన్స్ షేర్స్ అండ్ స్టాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జరిపిన లావాదేవీలూ ఉత్తవేనని తెలుస్తున్నది. అఫ్లూయెన్స్ ద్వారా మెహెతా.. రూ.11,487 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను అమ్మారని, అలాగే రూ.11,488 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను కొన్నారని చూపించారు. అయితే ఈ క్రయవిక్రయాలను అఫ్లూయెన్స్ ఖండించింది. సెబీ దర్యాప్తు అధికారులకు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అసలు తమ కస్టమరే కాదని అఫ్లూయెన్స్ తెలిపింది. కాగా, ఈ దర్యాప్తులో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ తమకు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని సెబీ అంటున్నది. కస్టమర్ల పూర్తి రికార్డులు, వ్యాపారుల వివరాలు, అనుబంధ సంస్థల ఆర్థిక స్టేట్‌మెంట్ల వంటి కీలక డాక్యుమెంట్లను ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నది. మరోవైపు సెక్యూరిటీ మార్కెట్లలో లావాదేవీలకు మెహెతాను అనుమతించవద్దని సెబీ ఆదేశించింది. అలాగే తమ దర్యాప్తునకు సహకరించాలని, కోరిన పత్రాలను అందజేయాలని కూడా సూచించింది.

రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కుంభకోణం ఆరోపణలతో గురువారం ట్రేడింగ్‌లో ఆ సంస్థ షేర్లు భారీగా నష్టపోయాయి. మదుపర్లు ఒక్కసారిగా అమ్మకాలకు దిగడంతో ఏకంగా 5 శాతం క్షీణించి లోయర్ సర్క్యూట్ లిమిట్‌ను తాకాయి. మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో 4.99 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్ఈలో రూ.104.65 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.103.92 వద్ద ముగిశాయి. దీంతో సంస్థ మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.162.38 కోట్లు ఆవిరైపోయి రూ.3,089.90 కోట్లకు పరిమితమైంది. మరోవైపు ఈ దెబ్బకు ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం, దేశీయ అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ షేర్లూ పడిపోయాయి. ఈ ఏడాది మార్చినాటికి రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో ఎల్ఐసీ వాటా 10.80 శాతంగా ఉన్నది. నిజానికి మూడేండ్ల క్రిందటి నుంచే విదేశీ సంస్థాగత మదుపర్లు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో వాటాలను తగ్గించుకుంటూపోతున్నారు. 2023 మార్చిలో 17.60 శాతంగా ఉంటే, 2026 మార్చిలో 14.26 శాతానికి వాటాలు తగ్గాయి. కానీ ఎల్ఐసీ మాత్రం అలాగే ఉంచుతూ వస్తున్నది. నష్టాలు వాటిల్లుతున్నా ఉపసంహరణలకు మాత్రం వెళ్లకపోవడం గమనార్హం. ఈ ఏడాది ఆరంభంలో కంపెనీలో ఎల్ఐసీ వాటా విలువ రూ.637 కోట్లుగా ఉంటే.. ఇప్పుడది దాదాపు రూ.347 కోట్లే మరి. ఈ క్రమంలోనే గురువారం కంపెనీ షేర్ వాల్యూ ఎన్ఎస్ఈలో 0.84 శాతం తగ్గి రూ.399.50 వద్ద నిలిచింది. బీఎస్ఈలో 0.97 శాతం నష్టంతో రూ.398. 50గా ఉన్నది.

**ఎవరీ రాజేశ్ మెహెతా..?**

రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న రాజేశ్ మెహెతా 1964, జూన్ 20న బెంగళూరులో జన్మించారు. చిన్నతనం నుంచే తండ్రి నగల వ్యాపారంపై ఆసక్తి పెంచుకున్న మెహెతా.. పెద్దయ్యాక ఆ దిశగానే అడుగులు వేశారు. సోదరుడు ప్రశాంత్‌తో కలిసి రూ.1,200 రుణంతో ఓ వెండి నగల సంస్థను ప్రారంభించారు. తొలుత దక్షిణ భారతంలో విస్తరించి, ఆ తర్వాత గుజరాత్, ముంబై వంటి మార్కెట్లలోకీ ప్రవేశించారు. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫైనర్లుగా, ఆభరణాల ఎగుమతిదారులుగా ఎదిగారు. ఇక 1995లో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించింది. రూ.100 కోట్లకుపైగా నిధులను సమీకరించి.. రిఫైనింగ్, తయారీ, రిటైలింగ్ రంగాల్లో సంస్థ బలపడింది. 2015లో స్విట్జర్లాండ్‌కు చెందిన బంగారం, తదితర అతి విలువైన లోహాల రిఫైనరీ సంస్థ వాల్కంబీని రూ.3,831.6 కోట్ల (400 మిలియన్ డాలర్లు)కు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కొన్నది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లోనూ విస్తరించింది.

**తప్పు చేయలేదు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్**

సెబీ ఆరోపణలను రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ఖండించింది. తాము ప్రకటించిన అన్ని ఆర్థిక వివరాలు సరైనవేనని, వాటిని ఎక్కువగా చూపలేదని స్పష్టం చేసింది. సమాచారం లోపం వల్లే సెబీకి కంపెనీకి మధ్య ఈ గందరగోళం నెలకొన్నదన్నది. అన్నింటిపైనా సెబీకి స్పష్టత ఇచ్చే పనిలోనే ఉన్నామన్న రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. కోరిన, కావాల్సిన డాక్యుమెంట్లను అందిస్తున్నామని వెల్లడించింది. ఓ ప్రముఖ జాతీయ వార్తా చానెల్‌తో కంపెనీ సీఎండీ రాజేశ్ మెహెతా మాట్లాడుతూ.. 'ఆదాయం, స్థూల లాభం విషయంలో సెబీ దర్యాప్తు అధికారులు తికమకపడ్డారు. రూ.15.15 లక్షల కోట్లు మేము పేర్కొన్న ఐదేండ్లలో ఆర్జించిన అసలు ఆదాయమే. అలాగే అఫ్లూయెన్స్‌తో జరిపిన లావాదేవీలూ నిజమే. ఈ సమాచారాన్ని సెబీకి అందజేశాం. కాబట్టి ఆర్థిక అవకతవకలకు అవకాశమే లేదు. సెబీకి ఉన్న అన్ని సందేహాలను తీర్చుతాం' అన్నారు.

# ఆసీస్‌పై సిరీస్ విజయం..
# పాక్ క్రికెటర్‌కు బంపరాఫర్!



ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్ విజయంతో పాకిస్తాన్ జట్టు జోష్‌లో ఉంది. అయితే సిరీస్ విజయంలో కీలకపాత్ర పోషించిన ఆ జట్టు ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్‌ను అదృష్టం తలుపుతట్టింది. ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభం కానున్న యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్) తొలి ఎడిషన్‌లో షాదాబ్ ఖాన్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. తద్వారా యూరోప్ టీ20 క్రికెట్ లీగ్‌లో ఆడనున్న తొలి పాక్ క్రికెటర్‌గా షాదాబ్ ఖాన్ నిలవనున్నాడు. ఇక ఈటీపీఎల్ టోర్నీలో షాదాబ్ ఖాన్ ఎడిన్‌బర్గ్ క్యాసిల్ రాకర్స్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కాగా ఈ ఎడిన్‌బర్గ్ క్యాసిల్ ఫ్రాంచైజీని మాజీ న్యూజిలాండ్ క్రికెటర్లు కైల్‌మిల్స్, నాథన్ మెక్‌కల్లమ్‌లు సొంతం చేసుకున్నారు. ఈ జట్టుకు మిచెల్ సాంట్నర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు. టామ్ బ్రూస్, టామ్ కరన్, జేజే స్మట్స్, ఆండ్రీ గౌస్‌తో కలిసి షాదాబ్ ఖాన్ ఆడనున్నాడు. కాగా ఎడిన్‌బర్గ్ మంచి ధరకే షాదాబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. టీ20 క్రికెట్‌లో ఈ పాకిస్తాన్ క్రికెటర్‌కు మంచి డిమాండ్ ఉంది. పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లో (పీఎస్ఎల్) ఇస్లామాబాద్ యునైటెడ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షాదాబ్ ఆ జట్టుకు మూడు పీఎస్ఎల్ టైటిల్స్ అందించడం విశేషం. పీఎస్ఎల్, బీబీఎల్, సీపీఎల్, బీపీఎల్, హండ్రెడ్ టోర్నీ కలిపి 350కి పైగా మ్యాచ్‌లాడిన షాదాబ్‌ఖాన్ 3,915 పరుగులు సాధించాడు. పాకిస్తాన్ తరఫున 124 టీ20ల్లో 1009 పరుగులు చేయడంతో పాటు 123 వికెట్లు పడగొట్టాడు. యూరోప్‌లో క్రికెట్‌ను ప్రోత్సహించే దిశగా స్కాట్లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్‌లోని స్థానిక క్రికెటర్లకు అవకాశాలు ఇచ్చేందుకు యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ పేరిట కొత్త టోర్నీని తీసుకొచ్చింది. యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌కు బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ కో-ఓనర్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ లీగ్‌లో చాలా మంది మాజీ క్రికెటర్లు, ప్రస్తుత క్రికెటర్లు కలిపి ఆయా ఫ్రాంచైజీలను కొనుగోలు చేశారు. కైల్ మిల్స్, నాథన్ మెక్‌కల్లమ్ (ఎడిన్‌బర్గ్ క్యాసిల్), రాహుల్ ద్రవిడ్ (డబ్లిన్ గార్డియన్స్), గ్లెన్ మ్యాక్స్‌వెల్ (ఐరిష్ వోల్ఫ్స్), స్టీవ్ వా (ఆమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్), జాంటీ రోడ్స్, ఫాఫ్ డుప్లెసిస్, హెన్రిచ్ క్లాసెన్ (రోటర్‌డామ్ డాకర్స్)కు ఓనర్లుగా ఉన్నారు. ఈటీపీఎల్-2026 టోర్నీ ఆగస్టు-సెప్టెంబర్ నెలల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్, నెదర్లాండ్స్ వేదికగా జరగనుంది.

### 34 ఎత్తుల్లోనే గుకేశ్‌ను ఓడించిన ప్రజ్ఞానంద




**ఓస్లో:** నార్వే చెస్ టోర్నీలో భారతీయ ప్లేయర్ ఆర్ ప్రజ్ఞానంద దూసుకెళ్తున్నాడు. ఆ టోర్నీలో ప్రస్తుతం అతను రెండో స్థానంలో నిలిచాడు. అయితే వరల్డ్ చాంపియన్, మరో భారత ఆటగాడు డీ గుకేశ్‌పై అద్భుతమైన విజయాన్ని ప్రజ్ఞానంద నమోదు చేశాడు. కీలకమైన మ్యాచ్‌లో కేవలం 34 ఎత్తుల్లోనే గుకేశ్‌ను మట్టికరిపించాడు. రెండు రో?జుల క్రితమే గుకేశ్ తన 20వ పుట్టిన రోజు జరుపుకున్నాడు. అయితే ఈ విక్టరీ ప్రజ్ఞానందకు ప్రతీకార విజయం అవుతుంది. ఈ టోర్నీలోనే నాలుగవ రౌండ్‌లో గుకేశ్ చేతిలో ప్రజ్ఞానంద ఓడిపోయారు. గుకేశ్‌పై గెలుపుతో టైటిల్ రేసుకు ప్రజ్ఞానంద చేరువయ్యారు. వరుసగా మూడు విక్టరీలతో మళ్లీ ఊపందుకున్నాడు. మూడు రోజుల క్రితం వెనుకబడ్డ నేను ఇప్పుడు టైటిల్ రేసులో ఉన్నట్లు ప్రజ్ఞానంద తెలిపారు. గత ఏడాది నార్వే చెస్ టోర్నీలో గుకేశ్, కార్ల్‌సన్ మధ్య తీవ్ర పోటీ ఉండే. అయితే ఈ ఏడాది కార్ల్‌సన్ పెద్దగా పర్ఫార్మ్ చేయలేకపోయాడు. గుకేశ్‌కు 8 పాయింట్లు ఉన్నాయి. పాయింట్ల పట్టికలో వెస్లే అగ్రస్థానంలో ఉన్నాడు. అతను 15.5 పాయింట్లతో దూసుకెళు_న్నాడు. ప్రజ్ఞానంద 15 పాయింట్లతో టైట్ ఫైట్ ఇస్తున్నాడు. ఇక మూడవ స్థానంలో 14.5 పాయింట్లతో అలిరెజా ఫిరౌజా ఉన్నారు.

## స్పోర్ట్స్

### శ్రీలంక జావెలిన్ త్రోయర్ రమేశ్ పథిరగే స్టన్నింగ్ షో




**రోమ్:** శ్రీలంక అథ్లెట్, జావెలిన్ త్రోయర్ రుమేశ్ పథిరగే స్టన్నింగ్ రికార్డు క్రియేట్ చేశాడు. రోమ్‌లో జరిగిన వాండా డైమండ్ లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అతను జావెలిన్‌ను 92.62 మీట్ల దూరం విసిరాడు. అయితే ఆసియా త్రోయర్లలో ఇప్పుడు రమేశ్ రెండో స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్, భారత త్రోయర్ నీరజ్ చోప్రా మధ్యలో లంక అథ్లెట్ చేరాడు. 2024 ఒలింపిక్ ఫైనల్ తర్వాత పథిరగే తొలిసారి ఉత్తమ ప్రదర్శన ఇచ్చాడు. రెండు సార్లు వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన ఆండర్సన్ పీటర్స్ డైమండ్ లీగ్‌లో జావెలిన్‌ను కేవలం 83.91 మీటర్ల దూరం మాత్రమే విసిరాడు. ఇక ప్రపంచ పోటీల్లో కాంస్య పతకం గెలిచిన కుర్టిస్ థాంప్సన్ ఈసారి జావెలిన్‌ను 83.89 మీటర్ల దూరం విసిరి మూడవ స్థానంలో నిలిచాడు. శ్రీలంక క్రీడాకారుడు తన తొలి ప్రయత్నంలో జావెలిన్‌ను 84.49 మీటర్ల దూరం విసిరాడు. ఇక తన రెండో ప్రయత్నంలో జావెలిన్ ను 90 మీటర్లు దాటించాడు. ఈ క్రమంలో అతను జావెలిన్‌ను 90 మీటర్ల దూరం విసిరిన ఆసియా వ్యక్తిగా రికార్డు క్రియేట్ చేశాడు. గతంలో వాడా డైమండ్ లీగ్‌లో 20 ఏళ్ల క్రితం ఆండ్రియాస్ థార్కిడ్ సన్ నమోదు చేసిన 90.34 మీటర్ల రికార్డును రుమేశ్ దాటేశాడు. అయితే ఆ రికార్డును బ్రేక్ చేస్తూ లంక అథ్లెట్ తన జావెలిన్‌ను 92.62 మీటర్ల దూరం విసిరాడు. తాజా ఫీట్‌తో లంక అథ్లెట్ తన ఖాతాలో కొత్త రికార్డు వేసుకున్నాడు. జావెలిన్‌ను 90 మీటర్ల మార్క్ దాటించిన నాలుగవ ఆసియా క్రీడాకారుడిగా నిలిచాడు. గతంలో చైనీస్ తైపియి అథ్లెట్ చెంగ్ చావో సున్(91.36), నీరజ్ చోప్రా(90.23), ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్ ఉన్నారు.



# 100 కథలు రిజెక్ట్.. ఎట్టకేలకు కొత్త సినిమాను లైన్‌లో పెట్టిన వైష్ణవ్ తేజ్!

'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆదికేశవ ఇచ్చిన దెబ్బ వైష్ణవ్ మీదా చాలా పడింది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి

# బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సునామీ.. తొలిరోజే రూ. 135 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ రా అండ్ రస్టిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం.. టీజర్ రిలీజ్



టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్ర చేస్తున్న సినిమా 'ద ఇండియన్ స్టోరీ'. మన దేశంలో పురుగు మందుల వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయే అంశం ఆధారంగా ఈ మూవీ తీశారు. ఇందులో కాజల్.. న్యాయవాదిగా కనిపించనుంది. కోర్ట్ రూమ్ డ్రామాగా దీన్ని తెరకెక్కించారు. వచ్చే నెల 24న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. అయితే సినిమాలోని విజువల్స్ ఏం చూపించకుండా కాన్సెప్ట్ ఏం ఉండబోతుందనే స్లైడ్స్ మాత్రమే వేశారు. 'మనం ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం', '50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల పురుగు మందులు వాడుతున్నాం', '20 కోట్ల మంది ప్రజలు వీటి బారిన పడ్డారు', 'ప్రతి మూడు కుటుంబాల్లో ఒకటి క్యాన్సర్‌తో పోరాడుతోంది', 'ప్రతి నిమిషానికి ఒకరిద్దరు చనిపోతున్నారు', 'ప్రతి ఏడాది 10 లక్షల మందికి పైగా చనిపోతున్నారు', ఇదే 'ద ఇండియా స్టోరీ' అని చూపించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# శివాజీ టీషర్ట్ వేసుకుని చిక్కుల్లో పడ్డ రితేష్ దేశ్‌ముఖ్.. నెటిజన్ల ఆగ్రహంతో క్షమాపణలు!



బాలీవుడ్ ప్రముఖ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ఉన్న టీషర్ట్ వేసుకోవడం వల్ల తలెత్తిన వివాదంపై సోషల్ మీడియా వేదికగా బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇటీవల రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ముద్రించి ఉన్న ఒక టీషర్ట్‌ను ధరించగా, దానికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే దీనిపై శివాజీ మహారాజ్ అనుచరులు, మరాఠా సంఘాలు, నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శివాజీ మహారాజ్ వంటి మహోన్నత వ్యక్తి చిత్రాన్ని టీషర్ట్‌లపై ముద్రించి ధరించడం ఆయనను అవమానించడమేనని, ఇది మరాఠా ప్రజల సెంటిమెంట్లను దెబ్బతీసిందని వారు మండిపడ్డారు. ఈ వివాదం రోజురోజుకూ ముదరడంతో నటుడు రితేష్ దేశ్‌ముఖ్ వెంటనే స్పందించి, తన వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే తనకు ఎనలేని గౌరవమని, ఆయన ఎప్పుడూ తన గుండెల్లోనే ఉంటారని రితేష్ పేర్కొన్నారు. ఆ టీషర్ట్ వేసుకోవడం వెనుక ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశం తనకు లేదని, కేవలం తనకున్న అభిమానాన్ని చాటుకోవడానికే అలా చేశానని ఆయన వివరించారు. అయినప్పటికీ దీని వల్ల శివాజీ మహారాజ్ ప్రేమికులు మరియు అనుచరుల మనోభావాలు దెబ్బతిన్నాయని తనకు తెలిసిందని, అందుకే తాను హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నానని రితేష్ మరాఠీ, హిందీ భాషల్లో ఒక సుదీర్ఘమైన నోట్‌ను విడుదల చేశారు.




# నిర్మాతగా మారిన నాగచైతన్య..

## నాగార్జున క్లాప్‌తో గ్రాండ్‌గా ప్రారంభమైన 'దూత 2'

అక్కినేని అభిమానులకు మరియు ఓటీటీ ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో సంచలన విజయం సాధించిన సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'దూత' సీక్వెల్ అధికారికంగా ప్రారంభమైంది. 'దూత సీజన్ 2' పూజా కార్యక్రమాలు అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ క్రేజీ సీక్వెల్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి కింగ్ అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి, ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి చిత్ర యూనిట్ మొత్తానికి తన ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు. ఈ సిరీస్‌తో అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో ఒక మైల్‌స్టోన్ చాప్టర్ మొదలైంది. కేవలం హీరోగానే కాకుండా, ఈ 'దూత 2' సిరీస్ ద్వారా ఆయన నిర్మాతగా సరికొత్త అవతారమెత్తారు. అన్నపూర్ణ స్టూడియోస్ మరియు నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత శరత్ మరార్‌లతో కలిసి చైతన్య స్వయంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండటం విశేషం. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా నాగచైతన్య స్పందిస్తూ, దూత సెకండ్ చాప్టర్‌లో అడుగుపెట్టడం, అలాగే నిర్మాతగా తన మొదటి అడుగు పడటం చాలా సంతోషంగా ఉందని, ఇదొక శుభపరిణామమని, ఇకపై మరింత మ్యాజిక్ క్రియేట్ అవ్వబోతోందంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. మొదటి సీజన్‌ను మైండ్ బ్లోయింగ్ ట్విస్టులతో అద్భుతంగా తెరకెక్కించిన టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె. కుమార్ ఈ రెండో సీజన్‌ను కూడా దర్శకత్వం వహిస్తున్నాడు. మొదటి సీజన్‌లో కీలక పాత్రలు పోషించిన మలయాళ నటి పార్వతి తిరువోతు, తమిళ నటి ప్రియా భవానీ శంకర్ ఈ సీక్వెల్‌లోనూ నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఇషాన్ ఛాబ్రా సంగీతం అందిస్తుండగా, ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే పద్మాకర్, ప్రవళ్య, అనుష పుంజాల తదితరులు ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పర్యవేక్షణలో భాగస్వాములుగా ఉన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967